RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 79 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 11 బుధవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## దక్షిణ భారతదేశంలో నటి స్నేహ నూతన టీవీసీతో ఆశీర్వాద్ ఆటా ప్రచారం


**• నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా**




హైదరాబాద్ / నగర నిజం : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు.దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు.ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

## టిపిసిసి ప్రధానకార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డి

**• టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృత్ఞతలు తెలియజేసిన జంగారెడ్డి**



కందుకూరు,జూన్ 10 (నగర నిజం) : టిపిసిసి ప్రధానకార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డిని నియమిస్తు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానకార్యదర్శిగా ఎంపికైన జంగారెడ్డి మంగళవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృత్ఞతలు తెలియజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా తనపై నమ్మకముంచి పదవి కట్టబెట్టినందుకు పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి,మంత్రులకు ప్రత్యేకంగా కృత్ఞతలు తెలిపారు.తన రాజకీయ జీవితం చిన్న నాటి మొదలు పెట్టి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ సర్పంచ్ గా,ఎంపిటిసిగా,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ గా,పార్టీలో పలు రకాల పదవుల్లో కోనసాగుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చానని ఆయన పేర్కొన్నారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను అధికారులకు,పార్టీకి చేరవేస్తు సమస్యలపట్ల పోరాటం చేసి సాధ్యమైనంతవరకు తీర్చేవాడినని తెలిపారు.కందుకూరు,మహేశ్వరం మండలాల్లో ఉన్న పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలు తెలుసుకునేవాడినని,నా్రశమను గుర్తించి నాకు పార్టీ రాస్ట్ర భాద్యతలు కట్ట బైట్టీనందుకు పార్టీకి ఎల్లవేళలా ఋణపడి ఉంటానని ఆయన అన్నారు.

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ...

**• మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ఎమెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి,యువ నాయకులు కార్తీక్ రెడ్డి**





కందుకూరు,జూన్ 10 (నగర నిజం) :మహేశ్వరం నియోజకవర్గము బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి జన్మదినము సందర్భంగా వారి మిత్ర బృందంతో కలిసి మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని, రాజేంద్రనగర్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లను శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా సబితమ్మ కార్తీక్ రెడ్డిలు సామ మహేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ,సామ మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గము కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా వారి 48 వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందకరంగా ఉందని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు వి. వెంకటరమణ,ఎం.ప్రభాకర్,ఎన్ రవీందర్,కే. దుర్గా మహేష్,వాసు బాబు,నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన సీఎం రేవంత్ రెడ్డి - జెల్లపల్లి నరేందర్-



రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):మంత్రి పదవుల పంపకం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ కొనియాడారు. మంత్రి పదవులు పంపకాల్లో మాల మాదిగ సమన్యాయం చేసినందుకు ఆయన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నరేందర్ పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకులందరినీ కలుపుకుపోతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నట్లు నరేందర్ ప్రశంసించారు. ప్రధానంగా దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని నరేందర్ గుర్తు చేశారు. ఇందుకోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా మంత్రి పదవుల విషయంలో మాల మాదిగలకు సమన్యాయం చేయడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని ప్రదర్శించారని నరేందర్ కొనియాడారు. క్యాబినెట్ లో మాల మాదిగలకు సముచిత స్థానం కల్పించినందుకు ఆయన సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

## దళితులకు మంత్రి పదవితో కాంగ్రెస్ నేతల సంబరాలు

**• గాంధీభవన్ లో మిఠాయిలు పంచి పెట్టిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**



రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):మంత్రి పదవుల పంపకాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు పెద్దపీట వేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు గాంధీభవన్ వేదికగా రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం కు నరేందర్ స్వీట్లు తినిపించి దళితులకు మంత్రి పదవిలో చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ కృతజ్ఞతలు చెప్పారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత గుంటి ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**• ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్**



రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సీనియర్ కాంగ్రెస్ నేత గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, పార్టీ సీనియర్ నేత, చిన్న గోల్కొండ సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ గుర్రం రణధీర్ రెడ్డి,కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మహమ్మద్ నజీర్ బాయ్,పాల్సన్, జర్నలిస్ట్ మన్నె మధు కిరణ్ తదితర నేతలు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో గుంటి ప్రవీణ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన కాంగ్రెస్ నేతలకు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపే లక్ష్యంగా పనిచేయాలి:డిఇఓ రమేష్ కుమార్







నాగర్ కర్నూల్ జూన్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో డిఈఓ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యాతో పాటు విలువలను అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాల పటిష్ట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దశగా ఏర్పాట్లను చేస్తున్నట్లు డీఈవో తెలిపారు.ఇంటింటి ప్రచార బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల వసతుల కరపత్రాన్ని పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు పరిశుభ్రతపై ఇస్తున్న శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడారు పాఠశాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూత్రశాలలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డిఈఓ ఈ సందర్భంగా సూచించారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# మధురానగర్‌లో విషసర్పాలకు నిలయంగా మారిన పార్కు

- విష సర్పాలు సంచరిస్తుండడంతో కాలనీవాసుల ఆందోళన
- ఆలనా,పాలనా లేక పిచ్చి మొక్కలతో నిండిపోయిన నర్సరీ





రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీ లో పార్కు స్థలం విషసర్పాలకు నిలయంగా మారింది. ప్రజలకు ఉపయోగపడాల్సిన పార్కు అధికారుల ఆలనా పాలనా లేక పిచ్చి మొక్కలతో విష సర్పాలకు ఆవాసంగా మారడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కులో విష సర్పాలు తిష్ట వేయడంతో పసిపిల్లలు బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీలో పార్కు స్థలం ఉంది. అయితే అధికారులు ఈ పార్కును అభివృద్ధి చేయకపోవడంతో కొంతకాలం పాటు దీనిని నర్సరీగా ఉపయోగించారు. అయితే గత కొంతకాలంగా నర్సరీ మూతపడడంతో పార్కు స్థలం కాస్త పిచ్చి మొక్కలతో నిండిపోయింది. దీంతో విష సర్పాలు ఇక్కడ తిష్ట వేస్తున్నాయి. పిచ్చి మొక్కలతో నిండిపోయిన పార్కులో విష సర్పాలు సంచరిస్తుండడంతో మధురానగర్ కాలనీవాసులు సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు ముగుస్తుండడంతో మరో రెండు రోజుల్లో స్కూళ్లు తెరుచుకోనున్నాయి. స్కూళ్లు ప్రారంభమైతే నిత్యం బడికి వెళ్లే చిన్నారులు ఈ పార్కు గుండా నడుచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అయితే పార్కులో విష సర్పాలు తిష్ట వేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో పార్కు (నర్సరీ) పిచ్చి మొక్కలతో నిండిపోయి విషసర్పాలకు నిలయంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే పార్కు స్థలాన్ని అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని మధురానగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చారీనగర్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి - సీపీఐ డిమాండ్

- చారీ నగర్ వద్ద ప్రభుత్వ భూమిని జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి అనే వ్యక్తులు కబ్జా చేశారని ఆరోపణ
- శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు ఫిర్యాదు చేసిన సీపీఐ నేతలు



రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారీ నగర్ వద్ద ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతల బృందం మంగళవారం నాడు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.గూడు లేని నిరుపేదల కోసం 1995 లో భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన పోరాటాల ఫలితంగా సర్వే నంబర్ 103/7 లో అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు నివేశన స్థలాలు మంజూరు చేసిందని నర్రాగిరి తో పాటు ఆ పార్టీ నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు తెలిపారు. అయితే ఈ స్థలం పక్కనే సర్వే నంబర్ 89 లో పట్టాదారు జనార్దన్ రెడ్డి తోపాటు మరో సర్వేనెంబర్ 103/6 లోని పట్టాదారు మల్లారెడ్డి ఇద్దరూ కలిసి పేద ప్రజలకు నివేశన స్థలాల కోసం మంజూరు చేసిన 103/7 లోని కొంత ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని వారు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా కబ్జాదారులు జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి ఇద్దరు కలిసి ప్రహరీ గోడలు సైతం నిర్మించుకున్నారని వారు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి ఆక్రమించుకున్న స్థలంకు సంబంధించి సర్వే జరిపించాలని వారు ఎమ్మార్వో రవీందర్ దత్ కు విజ్ఞప్తి చేశారు. వెంటనే సర్వే జరిపించి కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించాలని సీపీఐ నేతలు ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో రవీందర్ దత్.... విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని సీపీఐ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నేత రాచమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లేపల్లి స్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాదాద్రి భువనగిరి జూన్ 10 (నగరనిజం న్యూస్ ) యాదాద్రి భువనగిరి జిల్లా వోలిగొండ మండలం గొల్లేపల్లి స్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది.20 సంవత్సరాల తర్వాత పాఠశాల 2004 - 2005 లో పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తమకు విద్యాబోధన నేర్పిన గురువులను సత్కరించారు.అలాగే ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పొలగోని యాదవ్వ విద్యార్థి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో బర్రె మృతి



( నగర నిజం) రిపోర్టర్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతు దూదేకుల బషీర్ మియా కు చెందిన బర్రె మృతి చెందడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి తెలిపారు. ప్రభుత్వం తరఫున పేద రైతుకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. విద్యుత్ షాక్ కు గురైన బర్రెకు వైద్యం అందించేందుకు వెళ్లిన పశు వైద్య అధికారి పాండే గేదె మృతి చెందినట్లు తెల్పడం జరిగిందని ఆయన అన్నారు.

# కవులు,కళాకారులు, కార్మికులకు కర్షకులకు వల్లూరి ఫౌండేషన్ ఘన సన్మానం

- పలువురికి డాక్టరేట్ ప్రదానం




హైదరాబాద్ జూన్ 10 (నగరనిజం న్యూస్ )తెలంగాణ ఫార్మేషన్ డే ఆన్యూవల్ అవార్డు ఫంక్షన్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో జి జి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీనివాస్ రాజు అధ్యక్షత జరిగిన ఈఅవార్డు ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి అడిషనల్ డిసిపి వెంకటరమణ మరియు సినీ రంగ ఆర్టిస్టులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ సామాజిక చేసే కవులు కళాకారులకు వివిధ రంగాల కార్మికులకు కర్షకులకు సోషల్ వర్క్ యాక్టివేట్ నిర్వహిస్తున్నటువంటి వారిని గుర్తించి మీ వల్లూరి ఫౌండేషన్ ద్వారా అవార్డు ఇస్తున్నారంటే మంచి శుభ పరిణామమన్నారు. ఇలాంటి ఇంకెన్నో కార్యక్రమాలు చేయాలని అదేవిధంగా ఈ సమాజంలో ఉన్న పేదవారిని కూడా గుర్తించి మీ ఫౌండేషన్ ద్వారా ముందుకు తీసుకువెళ్లాలని తాను భావిస్తున్నానన్నారు. అదేవిధంగా వల్లూరి ఫౌండేషన్ ద్వారా అక్కనపల్లి శ్రీనివాస్ చారి ఈసీఐఎల్ కి చెందిన వ్యక్తి లెజెండ్స్ సోషల్ సర్వీస్ అండ్ క కల్చరేర్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ని పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారిని గుర్తించి డాక్టరేట్ పట్టా సర్టిఫికెట్ మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ గారు మరియు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా వారికి డాక్టరేట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. వారితోపాటు 25 నుంచి 30 మంది వరకు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు దైవాజ్ఞ శర్మ వల్లూరి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లింగం ,రాంపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ , జై భీమ్ ఫౌండేషన్ చైర్మన్ బందెల యాదగిరి, సింగర్ కృష్ణవేణి, భాష్పాక యాదగిరి , బండపల్లి మల్లేష్ , మచ్చ చంద్రయ్య, వల్లూరి ఫౌండేషన్ కార్యవర్గ సభ్యురాలు కుంకుమ భారతి తదితరితులు పాల్గొన్నారు.

# ఫాస్ట్‌ఫుడ్‌తో రోగాల బారిన పడుతున్న వినియోగదారులు

- చోద్యం చూస్తున్న అధికారులు
- జాతీయ వినియోదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు

హైదరాబాద్ జూన్ 10 (నగరనిజం న్యూస్ ):ఫాస్ట్ ఫుడ్ తో రోగాల బారిన పడుతున్న వినియోగదారులు చోద్యం అధికారులు చూస్తున్నారని



జాతీయ వినియోదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు అన్నారు.మంగళవారం మాసబ్ ట్యాంక్ లో సీసీఐ అధ్యక్షులు ఆఫీసులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశమునకు సిసిఐ జాతి ఉపాధ్యక్షులు హరిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రంగులు కలిసిన పదార్థాలు తిని రోగాలు బారిన పడుతున్నారన్నారు నిల్వ ఉంచిన చికెను మిగిలిపోయిన కోడిగుడ్లు వంటివి తినడం వలన గ్యాస్ సమస్యలు అల్సర్ వంటి సమస్యలు అధికంగా వస్తున్నాయని ప్రధానంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో తిన్నవారిలో నోటికి 80 శాతం మంది గ్యాస్ ట్రిక్ అల్సర్ క్యాన్సర్లతోటి బాధపడుతున్నారని అన్నారు సి సి ఏ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ భీమిరెడ్డి అధ్యక్షత వహించారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేవు వంటలకు పామాయిల్ ను వినియోగిస్తున్నారు కళాయిలో అడుగున అన్నం అంటుకుపోకుండా ఉండేందుకు ఎక్కువగా పామ్ ఆయిల్ వాడి తొందరగా పదార్థాన్ని తీసి కస్టమర్లకు అందిస్తున్నారు ఫుడ్ కార్పొరేషన్ నగరపాలక సంస్థ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ప్రధానంగా ఫ్రైడ్ రైస్ మంచూరియా నూడిల్స్ వంటి పదార్థాల్లో క్యాబేజీ టమోటా ఉల్లిపాయలు కొత్తిమీర వంటి ఆకు కూరగాయలు వినియోగిస్తారు అయితే మార్కెట్లో నాసిరకంగా పక్కన పెట్టిన టమోటాలు ఆకుకూరలు కొత్తిమీర పుదీనా క్యాబేజీ వంటి వాటిని తక్కువ ధర కొనుగోలు చేసి వాటిని పాస్ట్ ఫుడ్ సెంటర్లో వంటల్లో వాడి వినియోగదారులకు అందిస్తున్నారు కోడిగుడ్లు కూడా చికెన్ స్టాల్స్ కోడిగుడ్లు విక్రయించే దుకాణాల్లో పగిలిపోయి ఉన్న వాటిని కొనుగోలు చేసిన వాటిని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వాడుతున్నారు అధ్యక్షత వహించిన ప్రసంగిస్తూ రోజులు మారాయి ఉరుకులు పరుగులు జీవనం ఆహార పదార్థాలు ఆకర్షిస్తున్నాయి ప్రస్తుతం సంప్రదాయం వంటకాలు తినేందుకు ఇష్టపడటం లేదు ముఖ్యంగా యువత ఫ్యాషన్ తిండి అలవాటు పడి రోగాలు బారిన పడుతూ వైద్యులను ఆశ్రయిస్తున్నారు గుమగుమలాడే పదార్థాలలో రంగులు నెరవేస్తున్నారు దీంతో ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుంది ఎక్కడపడితే అక్కడ కుక్క గొడుగుల్లా వెలుస్తున్న లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తున్న అధికారులు మీనమేషాలు ఎక్కడ పెడుతున్నారు వెంటనే సంచార ఆహార ప్రయోగశాలలో ఉన్న వాటి మీద టోల్ ఫ్రీ నెంబర్లు వేయకపోవడం అధికారుల అసమర్థతకు అలసత్వకు నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో సీసీఐ కార్యవర్గ సభ్యులు, సిసిఎస్ సెక్రెటరీ సూపర్ బా నారాయణరెడ్డి ప్రసంగించారు.

# హైదరాబాద్ స్టైల్ తత్వ 5వ ఎడిషన్‌ను ప్రకటించిన ఎఫ్‌ఎల్‌ఓ

- జూన్ 13%-%14 తేదీలలోలైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ స్టైల్
- కేంద్ర ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో ప్రదర్శన



హైదరాబాద్, జూన్ 10(నగరనిజం న్యూస్ ) ఎఫ్ఐసీసీఐ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) హైదరాబాద్ చాప్టర్ నిర్వహించే సిగ్నేచర్ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ స్టైల్ తత్వ ఐదవ ఎడిషన్ జూన్ 13%-%14 తేదీలలో ..... హాల్ 2లో నిర్వహించనున్నట్టు మీడియా సమావేశంలో ప్రకటించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుంది.ఈ రెండు రోజుల ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా 205 ప్రదర్శకులు పాల్గొంటున్నారు. ఫ్యాషన్, డెకర్, హ్యాండ్‌లూమ్, ఆభరణాలు, హోమ్ లివింగ్, కళాత్మక ఉత్పత్తులు లాంటి విభాగాల్లో విస్తృత శ్రేణి ఉత్పత్తులు ప్రదర్శించనున్నారు. 10,000 మందికిపైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉంది. అధికారిక వాట్సాప్ క్రియేటివ్ చూపిన వారికి ప్రవేశం ఉచితం. లేకపోతే రూ.100 చెల్లించాల్సి ఉంటుంది.ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం జూన్ 13 ఉదయం 10:30 గంటలకు హైదరాబాదు మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి చేతుల మీదుగా జరుగుతుంది. గెస్ట్ ఆఫ్ హానర్‌గా ఎఫ్ఎల్ఓ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి పూనమ్ శర్మ మరియు సెలబ్రిటీ డ్రేపింగ్ ఆర్టిస్ట్ డాలీ జైన్ ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు.మీడియా సమావేశానికి ఫెమినా మిస్ ఇండియా 2023, మిస్ వరల్డ్ టాప్ 20 ఫైనలిస్ట్ నందిని గుప్తా గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, "ఇంటర్నేషనల్ బ్యూటీ కాంటెస్ట్‌లా, ఇది కూడా బ్రెయిన్‌తో కూడిన బ్యూటీ ప్రదర్శన. మహిళలు నిర్వహించే, ఉద్దేశంతో కూడిన ఈ ప్రదర్శన చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది," అని చెప్పారు.

# పోలీస్,మీడియా ఆధ్వర్యంలో దేవరకద్ర ఎస్సై జన్మదిన వేడుకలు





జూన్ 10,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగన్న జన్మదిన వేడుకలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐకి శాలువాతో సన్మానం చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది,రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు ఎస్ఐ నాగన్న ను కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# చాకల్ పల్లి గ్రామంలో "భూ భారతి రెవెన్యూ సదస్సు"



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 10(నగర నిజం ): మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలు ఉన్నా రైతులు విరసత్,మీసింగ్ సర్వే నంబర్,సదా బైనమ్మ,ఓల్డ్ రిజిస్టార్ పెడింగ్ సమస్య లు పరిస్కారం చేయుటకు రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ అన్నారు.ఈకార్యక్రమంలోఆర్ఐరవినాయక్,జగన్,కేశవులు,కొండయ్య,శ్రీను,రాములు,రఘు,వెంకటయ్య,కృష్ణయ్య,వెంకటయ్య,సుధాకర్,తిరుపతి,చెనయ్య,నారయణ,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయంలో వంటకాలపై శిక్షణ శిబిరం

- కేజీబీవీలో కొత్త మెనూ ఫుడ్,ఇక పై మాంసంతో పాటు గుడ్లు జిసిడిఓ శోభారాణి



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కల్వకుర్తి కస్తూర్బా బాలికల విద్యాలయంలో వంటకాలను మరింత రుచికరంగా, పరిశుభ్రంగా తయారు చేయడం కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం మంగళవారం నిర్వహించినట్లు జీసీడీవో శోభారాణి తెలిపారు. జిల్లాలోని 20 కేజీబీవీలో వంట చేసే 94 మంది మహిళలకు 12 రకాల వంటలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి, రుచికరమైన వంటల తయారీపై ప్రావీణ్యాన్ని అందజేశామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శోభరాణి మాట్లాడుతూ....నాగర్ కర్నూల్ జిల్లా లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయాలనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) తిరిగి ప్రారంభమవుతున్న తరుణంలో, విద్యార్థినులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఫుడ్ మెనూను మారుస్తూ నిర్ణయం తీసుకుందని ఆమె చెప్పారు.కేజీబీవీల్లో ఈ నెల 12వ తేదీ నుంచి కొత్త ఫుడ్ మెనూ అమలులోకి రానుందని,కేజీబీవీ బాలికలు ఈ విద్యా సంవత్సరంలో సరికొత్త వంటకాలను రుచి చూడనున్నట్లు తెలిపారు.గురుకుల విద్యాలయాల తరహాలో కేజీబీవీల్లోనూ మెనూ ఉండాలని ప్రభుత్వం సంకల్పించడంతో ఆ మేరకు జిల్లాలోని 20 కేజీబీవీల్లో చర్యలు తీసుకున్నామన్నారు.కొత్త ఆహార పట్టికలో కీలక మార్పులతో దాని ప్రకారం నెలకు రెండుసార్లు మాంసాహారం వడ్డిస్తారని, వారంలో ఐదుసార్లు గుడ్లు అందిస్తారు. ప్రతిరోజు ఆహారంలో నెయ్యి చేరుస్తామని చెప్పారు. ఈ మార్పులు బాలికల ఆరోగ్యానికి, పోషక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు. కొత్త వంటకాల తయారీపై వంట సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా నేడు అందించడం జరిగిందన్నారు. ఒక్కో విద్యార్థినికి గతంలో నెలకు రూ.1225 ఉన్న మెస్ ఛార్జీలను ప్రభుత్వం తాజాగా రూ.1740కి పెంచింది. దీనివల్ల ఒక్కో విద్యార్థినికి అదనంగా రూ.515 ఖర్చు చేయనున్నరని,ఈ పెంపు నాణ్యమైన పౌష్టికాహారం అందించడానికి దోహదపడుతుందని ఆమె తెలిపారు. వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12వ తేదీన కస్తూర్బా బాలికల విద్యాలయాలు పునఃప్రారంభం కానున్నాయని, ఆ రోజు నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 కేజీబీవీల్లోని బాలికలకు ఈ మెనూ ద్వారా ప్రయోజనం అందుతుందని ఆమె తెలిపారు. కొత్త మెనూను విద్యాలయాల్లో ప్రదర్శించడమే కాకుండా బాలికల తల్లిదండ్రులకు కూడా ఆహార పట్టికపై అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు.

- **కొత్త మెనూ ఇదే**

ఉదయం: జీరా రైస్, టమాట కిచిడి, సాంబారు, రాగి జావ, ఉప్మా, పూరి, పులిహోర, బోండా, వడ, చపాతి, బూస్టు, అరటి పండు,మధ్యాహ్నం: టమాట పప్పుతో అన్నం, రసం, పెరుగు, ఉడకబెట్టిన గుడ్డు, చికెన్, నెయ్యి,సాయంత్రం: ఉడకబెట్టిన శనగలు, బెల్లం-పల్లీలు, అల్లం ఛాయ్, మిల్లెట్ బిస్కెట్లు, పకోడి, ఎగ్ బజ్జీ,రాత్రి: వివిధ రకాల కూరలతో అన్నం, మజ్జిగ, సాంబారు.ఇది కేవలం ఆహార మెనూ మార్పే కాకుండా విద్యార్థినుల సంపూర్ణాభివృద్ధికి తీసుకున్న మంచి ముందడుగు కూడా. బాలికలు ఆరోగ్యంగా, శక్తివంతంగా పెరగాలంటే శరీరానికి కావలసిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్‌తో కూడిన ఆహారం ఎంతో అవసరం అని,ఈ మార్పుతో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో కేవలం విద్యలోనే కాకుండా ఇతర కార్యక్రమాలలోను చురుకుగా పాల్గొనేలా చేయాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల ప్రత్యేక అధికారులు , వంట చేసే మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతుభరోసా వెంటనే విడుదల చేయాలి: వర్ధపర్వతాలు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి




నాగర్ కర్నూలు జిల్లా జూన్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధ పర్వతాలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపనం చేస్తా ఉన్నారు. రైతులందరికీ రైతు రుణమాఫీ చేసిన మని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో ఎక్కడ పూర్తిస్థాయిలో కాలేదన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతా ఉన్న నేటికీ రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది అన్నారు బ్యాంకుల ద్వారా రైతన్నకి రుణాలు ఇవ్వాల్సింది పోయి నేటికీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రైతంగ సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల్ని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివవర్మ, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు, జి అశోక్, తారా సింగ్, నాగరాజు, సిపిఎం పార్టీ నాయకులు ఎండీ సలీం, బాల పీర్, రాజు, హనుమంతు, శివ, కార్తీకు, సంజు, చంద్ర నాయక్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల పట్ల తస్మాత్ జాగ్రత్త

## - రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ హెచ్చరిక -

- ఇళ్ళ వద్ద సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచన
- లోన్ యాప్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చింతమనేని హెచ్చరిక



రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ఇళ్లల్లో నివాసముండే వారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ సూచించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను తమ ఇళ్ల వద్ద ఉపయోగించాలని చెప్పారు. రాజేంద్రనగర్ పరిధిలోని జనచైతన్య కాలనీలో జరిగిన వృద్ధ దంపతుల జంట హత్యల నేపథ్యంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రజలకు పలు సూచనలు చేశారు. యజమానులు తమ ఇళ్లల్లో పనికి కుదుర్చుకునే అపరిచిత వ్యక్తుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరు పడితే వారిని ఇంట్లోకి రానివ్వరాదన్నారు. నేరస్తులు సరికొత్త ఎత్తులతో దారుణాలకు పాల్పడుతున్నందున ఇంటి యజమానులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ఇళ్ల వద్ద అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ సలహా ఇచ్చారు. ప్రస్తుతం తక్కువ ధరకే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా వస్తువులను దిగుమతి చేసుకునే విషయంలో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఇటీవలి కాలంలో లోన్ యాప్ ల ద్వారా మోసపోతున్న బాధితుల సంఖ్య రోజు రోజుకూ రెట్టింపు అవుతున్నాయని,వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ చింతమనేని హెచ్చరించారు.

# ఉద్యోగం నుంచి తీసేశాడని యజమాని దంపతుల ఊపిరి తీసిన డ్రైవర్

- బురఖా వేసుకొని స్నేహితుడి సాయంతో యజమాని దంపతులను క్రూరంగా హత్య చేసిన డ్రైవర్
- రాజేంద్రనగర్ జన చైతన్య కాలనీలో సంచలనం రేపిన వృద్ధ దంపతుల హత్య కేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు
- నిందితులు మహమ్మద్ షకిల్ సల్మాన్, ముజీబుద్దిన్ అరెస్ట్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్











రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):ఐదు రోజుల క్రితం రాజేంద్రనగర్ పరిధిలోని జనచైతన్య ఫేస్-2 కాలనీలో జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసు మిస్టరీని పోలీసులు చేదించారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి నాలుగు రోజుల్లో నిందితుల ఆట కట్టించినట్లు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రకటించారు.ప్రవర్తన నచ్చక ఉద్యోగంనుండి తీసేసాడు అనే కోపంతో డ్రైవర్ మహమ్మద్ షకిల్ సల్మాన్ తన స్నేహితుడితో కలిసి యజమాని దంపతులను కత్తులతో పొడిచి కిరాతకంగా హత్య చేసినట్లు తేలిందని చింతమనేని తెలిపారు. సంచలనం సృష్టించిన వృద్ధ దంపతుల హత్య కేసులో నిందితులు మెదక్ జిల్లాకు చెందిన మహమ్మద్ షకిల్ సల్మాన్ (డ్రైవర్) తో పాటు అసలు స్నేహితుడు ముజీబుద్దీన్ ను అరెస్టు చేసినట్లు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం నాడు రాజేంద్రనగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ జంట హత్యల ఉదంతం... నిందితుల అరెస్ట్ వివరాలను మీడియాకు వెల్లడించారు డీసీపీ చింతమనేని శ్రీనివాస్. డీసీపీ చింతమనేని శ్రీనివాస్ కథనం ప్రకారం.... మెదక్ జిల్లా లోని ఘన్ పూర్ మండలానికి చెందిన మహమ్మద్ షకిల్ సల్మాన్ అనే యువకుడు గత కొంతకాలంగా హైదరాబాదులో నివాసం ఉంటూ డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రెడ్ హిల్స్ కాలనీలో నివాసముంటున్న హతులు షేక్ అబ్దుల్లా హమీద్, రిజ్వానా దంపతుల వద్ద గత రెండేళ్లుగా షకీల్ సల్మాన్ డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అబ్దుల్లా హబీబ్ రిజ్వానా దంపతులు ఇటీవల రాజేంద్రనగర్ పరిధిలోని జనచైతన్య ఫేస్ -2 కాలనీకి మకాం మార్చారు. ఇదిలా ఉండగా డ్రైవర్గా ఉద్యోగం చేస్తున్న మహమ్మద్ షకీల్ సల్మాన్ ప్రవర్తన నచ్చకపోవడంతో పలుసార్లు యజమాని హమీద్ మందలించాడు. సల్మాన్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో 8 నెలల క్రితం అతని ఉద్యోగం నుంచి తీసేశాడు. దీంతో రగిలిపోయిన షకీల్ సల్మాన్ ఎలాగైనా సరే యజమానిని హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు మెదక్ జిల్లా లోని రషీద్ కాలానికి చెందిన తన స్నేహితుడు ముజీబుద్దీన్ తో కలిసి హత్యకు పథకం రచించాడు. అయితే హత్య చేయడానికి స్నేహితుడు ముజీవుద్దీన్ వెనకడుగు వేయడంతో అతనికి చెల్లించాల్సిన 40,000 అప్పు డబ్బులు ఇస్తానని భరోసా ఇచ్చాడు షకీల్ సల్మాన్. అయితే తనకు తన యజమాని వద్ద డబ్బులు రావాల్సి ఉందని, అక్కడికి నాతో పాటు వస్తే డబ్బులు ఇస్తానని నమ్మబలికాడు.ఈ మేరకు జూన్ 5వ తేదీ రాత్రి తన స్నేహితుడు ముజీబుద్దీన్ తో కలిసి జన చైతన్య కాలనీకి చేరుకున్న షకీల్ సల్మాన్...యజమాని తనను గుర్తుపట్టకుండా ఉండడానికి గాను బురఖా ధరించాడు. మరోవైపు వెంట వచ్చిన స్నేహితుడు తలకు క్యాప్ పెట్టుకొని ముసుగు (మాస్క్) ధరించాడు. అయితే తన పేరు చెబితే యజమాని లోనికి రానివ్వడు అని ముందే గ్రహించిన షకీల్ సల్మాన్... యజమానికి నమ్మకస్తుడైన అలీ అనే వ్యక్తి పేరుతో వాచ్మెన్ ద్వారా ఫోన్ చేయించారు. ఇది నిజమని నమ్మిన యజమాని హమీద్ వారిని లోపలికి పంపాల్సిందిగా వాచ్మెన్ కు చెప్పాడు. అంతే లోపలికి బురఖా వేసుకొని లోనికి ప్రవేశించిన డ్రైవర్ షకీల్ సల్మాన్ ఒక్కసారిగా కత్తితో యజమాని హమీద్ పై దాడి చేసి హతమార్చాడు. అడ్డుకోబోయిన అతని భార్య రిజ్వానా ను సైతం కత్తులతో పొడిచి అత్యంత కిరాతకంగా హత్య చేశాడు ఆ కిరాతకుడు. చనిపోయారని నిర్ధారించుకున్నాక యజమాని జేబులో ఉన్న 600 రూపాయలతో పాటు ఖరీదైన మొబైల్ ఫోన్ ను తీసుకొని బయటకు జారుకున్నారు. ఈ జంట హత్యలు సంచలనం సృష్టించడంతో నిందితుల ఆట కట్టించాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు పోలీసులకు జారీ చేశారు. దీంతో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పర్యవేక్షణలో రాజేంద్రనగర్ పోలీసుల తో పాటు ఎస్ఓటి, సీసీఎస్ బృందాలను రంగంలోకి దింపి నాలుగు రోజుల్లో నిందితుల ఆట కట్టించారు పోలీసులు. ఈ మేరకు ప్రధాన నిందితుడు మహమ్మద్ షకీల్ సల్మాన్ తో పాటు హత్యలకు సహకరించిన అతని స్నేహితుడు మహమ్మద్ ముజీబుద్దీన్ ను అరెస్టు చేసినట్లు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరించారు. నిందితుల వద్ద నుండి అత్యవసరం ఉపయోగించిన కత్తి, ద్విచక్ర వాహనం తో పాటు బురఖా,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

- **పోలీసులకు చింతమనేని ప్రశంస**

రాజేంద్రనగర్ లో సంచలనం రేపిన జంట హత్యల కేసులోచాకచక్యంగా వ్యవహరించి నిందితుల ఆట కట్టించిన రాజేంద్రనగర్ పోలీసులతో పాటు రాజేంద్రనగర్ ఎస్ఓటి టీమ్స్, సీసీఎస్ బృందాలను డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అభినందించారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవరకద్ర ఎస్సై నాగన్న జన్మదిన వేడుకలు



జూన్ 10,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగన్న జన్మదిన వేడుకలు మంగళవారం రోజు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ నాగన్న ను శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి,అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా దేవరకద్ర మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు చందుగౌడ్ ఆధ్వర్యంలో కూడా ఎస్ఐ నాగన్న జన్మదిన వేడుకలు నిర్వహించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఎస్సై జన్మదినం సందర్భంగా దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు ఎస్ఐ నాగన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ఎస్సై నాగన్న కృతజ్ఞతలు తెలిపారు.



# అమదాపూర్ గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్ర వేత్తలు




మొయినాబాద్, జూన్ 10(నగర నిజం):మండల పరిధిలోని అమదాపూర్ గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని సహజ వనరుల మరియు పర్యావరణ విభాగం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అను కార్యక్రమం తేద 10.06.2025 నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సహజ వనరుల మరియు శాస్త్రవేత్త డా. టి. ఎల్. నీలిమ గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటలకు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులను తగ్గించుకోవాలి అని పంటలకు అవసరం మేరకే రసాయనాలను వినియోగించి పంట మార్పిడి యొక్క ఆవశ్యకతను వివరించారు తదనంతరం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ డి.రజని గులాబి లో సమగ్ర కలుపు యాజమాన్యం ఎరువుల గురించి వివరించారు తదుపరి షేడెనెట్ లలో కూరగాయల నారు పెంపకం గురించి వివరించారు కూరగాయ మరియు పూల తోటలలో డ్రిప్ స్ప్రింక్లర్ మరియు మల్చింగ్ యొక్క అవశ్య కథను వివరించారు ఈ కార్యక్రమంలో ఆండాపూర్ పశువు వైద్య అధికారి ( గ్రామ ప్రత్యేక అధికారి) డా దేవి రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి సామ రవీందర్ రెడ్డి , బుర్గు గోపి కృష్ణ రెడ్డి , గ్రామ కిసాన్ సంగ్ అధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్ కిసాన్ సంగ్ కార్యదర్శి శేరి రామ్ రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, రైతు యువ నాయకుడు మాడి వెంకట్ రెడ్డి, పొతుల గోపాల్ యాదవ్, ఆర్.గోపాల్ చారి, బాత్కు రవీందర్ యాదవ్, శ్రీరాములు , సామ బోజి రెడ్డి పాల్గొన్నారు.

# మొక్కలు నాటి చెట్లను పెంచాలి ఐఏఎస్ అధికారి టికె.శ్రీదేవి

- చిలుకూరిలో డ్రై రిసార్ట్స్ కలెక్షన్స్ సెంటర్ డిఆర్సిసి ప్రారంభోత్సవం.
- మొక్కలు నాటి చెట్లను పెంచాలి ఐఏఎస్ అధికారి టికె శ్రీదేవి.
- చిలుకూరిలో డ్రై రిసార్ట్స్ కలెక్షన్స్ సెంటర్ డిఆర్సిసి ప్రారంభోత్సవం.



మొయినాబాద్, జూన్ 10(నగర నిజం):రేపటి భావి భావి తరాలకు మొక్కలు నాటి చట్టం పెంచే బాధ్యత మన అందరిపై ఉందని ఐఏఎస్ అధికారి టి కే శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారము మండల పరిధిలోని చిలుకూరు మున్సిపల్ పరిధిలో డ్రై రిసార్ట్స్ కలెక్షన్ సెంటర్ డిఆర్సిసి సంస్థను ఆమె ప్రారంభించారు ఈ ప్రాణాలిక 100 రోజులపాటు సాగానుంది ఈ సందర్భంగా ప్రణాళికను ప్రారంభించిన ఆమె పరిసర ప్రాంతాలలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయిజుద్దీన్ తో కలిసి. మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రై రిసార్ట్స్ కలెక్షన్ సెంటర్ ను అధికారులు నిత్యం పర్యవేక్షించి పరిశీలించాలని సూచించారు తడి చెత్త పొడి చెత్త పారిశుద్ధ కార్యక్రమం ప్రజలకు ఎంత అవసరమన్నారు దీనివలన ప్రజలకు ఎలాంటి రోగాలు సమకూర్చే అవకాశం ఉండదన్నారు అదేవిధంగా సమీపిస్తున్న వనమోత్సవ కార్యక్రమం హరిత కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని తమవంతు కృషిగా మొక్క నాటి చెట్లను పెంచితే భావితరాలకు నీడను ఇచ్చిన వాళ్ళవుతామని తెలియజేశారు పురపాలక సంఘం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ఇలాంటి డ్రై రిసార్ట్స్కలెక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందించారు నూతనంగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం పరిసరాలు పరిశుభ్రత ఎంతో అవసరమని తెలియజేశారు మున్సిపల్ పరిధిలోని ఇండ్లలో చెత్తను తడి పొడిగా వేరుచేసి సిబ్బంది తీసుకొచ్చే విధంగా అధికారులు గురువినీలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు ప్లాస్టిక్ వాడడంపై నిషేదించే విధంగా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మొహజ్జదిన్. మున్సిపల్ అధికారులు జమిల్ సంధ్యారాణి వెంకటేష్ వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్ శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చారీనగర్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి - సీపీఐ డిమాండ్

- చారీ నగర్ వద్ద ప్రభుత్వ భూమిని జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి అనే వ్యక్తులు కబ్జా చేశారని ఆరోపణ
- శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు ఫిర్యాదు చేసిన సీపీఐ నేతలు





రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారీ నగర్ వద్ద ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతల బృందం మంగళవారం నాడు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.గూడు లేని నిరుపేదల కోసం 1995 లో భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన పోరాటాల ఫలితంగా సర్వే నంబర్ 103/7 లో అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు నివేశన స్థలాలు మంజూరు చేసిందని నర్రాగిరి తో పాటు ఆ పార్టీ నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు తెలిపారు. అయితే ఈ స్థలం పక్కనే సర్వే నంబర్ 89 లో పట్టాదారు జనార్ధన్ రెడ్డి తోపాటు మరో సర్వేనెంబర్ 103/6 లోని పట్టాదారు మల్లారెడ్డి ఇద్దరూ కలిసి పేద ప్రజలకు నివేశన స్థలాల కోసం మంజూరు చేసిన 103/7 లోని కొంత ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని వారు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా కబ్జాదారులు జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి ఇద్దరు కలిసి ప్రహరీ గోడలు సైతం నిర్మించుకున్నారని వారు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి ఆక్రమించుకున్న స్థలంకు సంబంధించి సర్వే జరిపించాలని వారు ఎమ్మార్వో రవీందర్ దత్ కు విజ్ఞప్తి చేశారు. వెంటనే సర్వే జరిపించి కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించాలని సీపీఐ నేతలు ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో రవీందర్ దత్.... విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని సీపీఐ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నేత రాచమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సహజీవన సందేశం

## చిలుకూర్ ఆయుష్ కేంద్రంలో వృక్షారోపణ




మొయినాబాద్ జూన్ 10(నగర నిజం): చిలుకూర్ ఆయుష్ డిస్పెన్సరీ ప్రాంగణంలో మంగళవారం ప్రముఖ యోగా శిక్షకురాలు యెలగాని మహేశ్వరి గౌడ్ ఆధ్వర్యంలో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘసభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెక్రటరీ వెంకటేష్, వైద్యాధికారి డా. సమ్యుక్త రాణి, కరోబార్ రాజేశ్, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, సముద్ర, సురేఖ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆయుష్ కేంద్రం పరిసరాలను పచ్చదనంతో నింపే ఉద్దేశ్యంతో పలు వృక్షాలను నాటారు.ఈ సందర్భంగా మహేశ్వరి గౌడ్ మాట్లాడుతూ "యోగం మనిషిని అంతర్గతంగా శుద్ధి చేస్తే, చెట్లు వాతావరణాన్ని శుద్ధి చేస్తాయి. యోగం మనలో ప్రకృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుంది. ఇది కేవలం ఒక వ్యాయామం కాదు జీవనశైలి మార్పుకు దారితీసే సాధన," అని పేర్కొన్నారు. సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచే ఈ తరహా కార్యక్రమాలు అవసరమన్నారు. డా. సమ్యుక్త రాణి మాట్లాడుతూ, ఆయుష్ విధానాలు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకమైనవని, పచ్చదనం అనేది ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేదిగా పనిచేస్తుందని వివరించారు. కార్యక్రమం చివర్లో సమూహ యోగా ప్రదర్శన చేపట్టారు. "స్వస్థ శరీరం స్వచ్ఛ వాతావరణం" అనే అంశంపై ప్రజలకు సందేశమిచ్చారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించేందుకు సంకల్పబద్ధంగా ప్రమాణం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- పల్లెపహాడ్ లో బడిబాట కార్యక్రమం
- ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు పోటీ తత్వం పెంపొందుతుంది
- 90 శాతం ఉద్యోగాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే వస్తున్నాయి
- పిల్లల్ని ప్రైవేట్ స్కూలుకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచన
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల







గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,10,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ స్కూల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నారని పాఠశాల ఆర్అండ్ఆర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను గురించి తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు పోటీ తత్వం పెంపొందుతుందని, నిత్య జీవితంలో తలెత్తిన వివిధ సమస్యలను ఎలా అధిగమించాలో ప్రభుత్వ పాఠశాలల్లో నేర్పిస్తామన్నారు. సుమారుగా 90 శాతం ఉద్యోగాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే వస్తున్నాయనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. డబ్బులు పెట్టికొనే విద్య మనకెందుకని, ప్రైవేటు విద్య పైన తల్లిదండ్రులు, ప్రజలు మోజు వీడాలన్నారు. పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించవద్దని మంజుల కోరారు. ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి సంపాదించిన డబ్బును తల్లిదండ్రులు ఫీజుల పేరిట వృధా చేసుకోవద్దని సూచించారు. చక్కటి ఉచిత చదువుతోపాటు సకల సౌకర్యాలు కలిగిన మన ఊరిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ వన్ ప్రభుత్వ పాఠశాల పిల్లల్ని అన్ని విషయాల్లో అద్భుతంగా తయారు చేస్తున్నామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో యూకేజి నుంచి 7వ తరగతి వరకు పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో బోధనను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయురాలు ఎం ప్రభావతి, ఆర్. రేణుక, బి. గీతా మాధురి, సీహెచ్ శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా త్రిషమ్మ

- చిన్న వయసులోనే అందోల్ ప్రజలకు గుండెల్లో నిలిచిన త్రిషమా







ద
(నగర నిజం ) రాయికోడ్ మండలం,సంగారెడ్డి పట్టణంము తన నివాసంలోని, వివిధ గ్రామాల నుండి. వచ్చిన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న త్రిషమ్మ. నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా కష్టాల్లో ఉన్న పేదలకు ఆర్థిక సాయం.రాజనర్సింహ ఫౌండేషన్ తో చేయుట ఈయుటతాత తండ్రి బాటలోనే కూతురు చిన్న వయసులోనే అందోలు ప్రజలకు గుండెల్లో నిలిచిన త్రిష అందోల్ నియోజకవర్గంలోని త్రిషమ్మ ఈ పర్యటనలోని ఎంతోమంది కష్టాలను సుఖాలను బాధలను పంచుకోవడం జరిగింది

# సామాజిక న్యాయం... కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- దళితులకు మంత్రివర్గంలో పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పిసిసి కార్యవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,10,(నగరనిజం): రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుండగా ఇందుకు ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గం, పిసిసి కార్యవర్గాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఒకటి రెండు శాతం ఉన్న కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దళితులు బీసీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా చారిత్రాత్మక నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు సౌకర్యం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి బయట పెడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత కొత్త కొత్త డ్రామాలకు తెరలేపుతున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నో ఆశలతో నమ్మి ఓటేసిన గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్ తన పార్టీ ఎమ్మెల్యే చనిపోతే మాత్రం పరామర్శకు వెళ్లినట్లు వివరించారు.

# ప్రజ్ఞాపూర్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎన్నికైన కార్యక్రమం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్, 10,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఆటో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు పూదరి లింగం, ఉపాధ్యక్షులు దార దుర్గయ్య, క్యాషియర్ ఎండి అక్బర్ పాషా, ప్రధాన కార్యదర్శులు నవీన్ ,నాగపూరి అశోక్, సలహాదారులు గజ్వేల్ స్వామి, మెతుకు చంద్రం, మెతుకు దశరథ, దూల శీను, కాటు రమేష్ ,ఎండి అక్బర్ పాషా ,రాజానరసింహు, శిరసాగర్ అశోక్, గరిక రమేష్, కలకొండ దాసు, ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

11 బుధవారం,జూన్,2025

# వైట్ టీ షర్ట్ మూమెంట్ సమాజ కార్యకలాపాలు





కొండపాక మండలం , జూన్,10,(నగరనిజం): సిరిసినగండ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, సిద్దిపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి. డాక్టర్ బిఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం ఎం పి పి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను గమనించి ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిష్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొండపాక మండల్ అధ్యక్షులు వాసారి లింగారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భట్ట పరశు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లిసుదర్శన్, కొలుపుల గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆరిఫ్ ,కొండపాక మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల బాబు, కొండపాక మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్, కొండపాక మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు త్రినేష్, సిరిసినగండ్ల గ్రామ అధ్యక్షుడు చెంది కర్ణాకర్, సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్ ,బడాకోల్ నరేష్, కరడవెల్లి ప్రవీణ్ ,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గవ్వల కనుకమల్లు, ప్రధాన కార్యదర్శి వేముల నరేష్, జనరల్ సెక్రెటరీ దబ్బెట శేఖర్, ముత్యాల పరశురాములు, దేవదాస్, గ్రామ ఉపాధ్యక్షులు చుక్క రవీందర్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయడం జరిగింది.

# గోపూజతో ప్రారంభమయిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవాలు



చౌటుప్పల్ జూన్ 10 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపల్ స్థానిక శ్రీ సత్య దేవాసహిత అయ్యప్ప దేవాలయంలో 10 వ వార్షిక బ్రహ్మోత్సవం గోపూజతో ప్రారంభమైనవి. దేవాలయ మూల విరాట్లకు పంచామృత అభిషేకములు గణపతి హోమం,ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించడం జరిగింది. అన్నదానం గుర్రం వెంకటేశం విమల దంపతులు నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం తిరందాసు రామలింగం సుశీల కుటుంబ సభ్యులచే నిర్వహించబడును దేవాలయం అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయ పదవ వార్షికోత్సవనికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదములు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని భగవంతున్ని కోరుకుంటున్నాను. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మంచికంటి భాస్కర్, దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి,తూర్పాటి శంకర్,చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్, తాడూరు పరమేష్,సుర్వి నర్సింహా గౌడ్, తూర్పునూరు నరసింహ గౌడ్,చెవ్వగొని మహేష్ గౌడ్, ఎలుగుబెల్లి అనిల్, దేప అనిల్, బొడ్డు రాజేందర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, వీరమల్ల యాదయ్య గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, ఉప్పల కేదారినాథ్, కర్నాటి శ్యామ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

- పరమేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్
- పరమేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన తొండుపల్లి నేతలు









రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి లో ఈ మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు అభిమానుల సమక్షంలో పరమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తో పాటు బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తదితర నేతలు కొండా పరమేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**• పరమేష్ గౌడ్ కు స్థానిక నేతలు అభినందనలు**

మరోవైపు తొండుపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు పెదిరిపాటి శేఖర్ గౌడ్, పెద్దపాటి సుధాకర్ గౌడ్,దొడ్డ పెంటయ్య,రేణట్ల అశోక్ గౌడ్, పోలపల్లి సునీల్ గౌడ్,కోడూరు సుఖేందర్,కొండ సుదర్శన్ గౌడ్,ఏ.సిద్దులు,
నర్సింగ్, దామోదర్ అలియాస్ చంటి,బి.రాజు తదితర నేతలు సైతం కొండా పరమేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దేవుడి దయతో పరమేష్ గౌడ్ కలకాలం చల్లగా వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని దేవుడిని కోరుకుంటున్నట్లు వారు ప్రకటించారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

- విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్



చౌటుప్పల్ జూన్ 10 (నగర నిజం) : ఎలాంటి అనుమతులు లేకుండా చౌటుప్పల్ లోని అంబిటాస్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకట్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మండలంలోని అంబిటాస్ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఏలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని తెలుసుకొని స్కూల్ ముందు ధర్నా చేసి బుక్స్ ను మండల విద్యాశాఖ అధికారులతో సీజ్ చెపించడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి ప్రకాష్ తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారాని , అనుమతులు లేకుండా అంబిటస్ స్కూల్లో పుస్తకాలు అమ్ముతూ విద్యా వ్యాపారాన్ని కొనసాగుతున్నారని విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే అధికారులు అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపు రద్దు చేయాలని విద్యా వ్యాపారం కాకుండా విద్య అందరికీ అందేలా విద్యాభ్యాసం ఉండాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్,మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్,వరుణ్,మండల కమిటీ సభ్యులు చీమకండ్ల కిషోర్ ,జయంత్ ,వెంకట్, సిద్దు, మహేష్,శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సమస్య సమస్య లాగే ఉంది . రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఓకే ఒక్క జిల్లా ఖమ్మం . తీన్మార్ మల్లన్న





ఖమ్మం: జూన్ 10, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : పొడకండి రాంబాబు అధ్యక్షతన ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఖమ్మం భౌతిక పరిస్థితి ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు . 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసనసభకు రాజ్యసభకు వెళ్లకపోవడం అనేది బాధాకరమని . ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మరెడ్లు పార్టీలో కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు .. అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభం ఇస్తామని ... 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే , ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు . జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు . అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు . ఖమ్మం ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి అని చెప్పారు . ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను , బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ , ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు , మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ , ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్ర నాయక్ , పెళ్లూరి విజయ్ కుమార్ పి ఆర్ దేవి టీవీ రాజు పల్లెపు సోమరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సినీనటి మధు కృష్ణ

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్
- రాజేంద్రనగర్ లో తిరుగులేని నేత ప్రకాష్ గౌడ్ అని ప్రశంసించిన సినీనటి మధు కృష్ణ





రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ ప్రాంతానికి చెందిన సినీనటి మధు కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ఆధ్వర్యంలో అనుచరులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి వెళ్లిన సినీ నటి మధు కృష్ణ.... కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మధు కృష్ణను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలామంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.

**• రాజేంద్రనగర్ లో తిరుగులేని నేత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ - సినీ నటి మధు కృష్ణ**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఓటమి ఎరుగని నేతగా ఎదిగిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సినీనటి మధు కృష్ణ ప్రకటించారు. రాజకీయ ఆరంగేట్రం చేసిన నాటి నుండి ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో వరుస విజయాలతో రికార్డు సృష్టించారని ఆమె కొనియాడారు. ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, అందువల్లనే రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు వరుసగా నాలుగు పర్యాయాలు ఆయన ఎమ్మెల్యేగా గెలిపిస్తూ వచ్చారని ఆమె అభినందించారు. మరోవైపు పార్టీలో తనకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని సినీనటి మధు కృష్ణ స్పష్టం చేశారు.




# ఘనంగా కాంగ్రెస్ నేత గుంటి ప్రవీణ్ జన్మదిన వేడుకలు

- ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్
- గుంటి ప్రవీణ్ ను శాలువా కప్పి ఘనంగా అభినందించిన జర్నలిస్ట్ మన్నే మధు కిరణ్





రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సీనియర్ కాంగ్రెస్ నేత గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మహమ్మద్ నజీర్ బాయ్,జీపీ.పాల్సన్, జర్నలిస్ట్ మన్నె మధు కిరణ్, సంజీవరెడ్డి, చిరంజీవి గౌడ్, స్థానిక నేతలు సుధాకర్ గౌడ్, శ్రీనివాస్, సురేష్ ముదిరాజ్ తదితర నేతలు కాంగ్రెస్ సీనియర్ నేత గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో గుంటి ప్రవీణ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన కాంగ్రెస్ నేతలకు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు.



# నేడు జిల్లాకు ఎస్సీ ఎస్టి కమిషన్

నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ఎస్సీ ఎస్టీ కమిషన్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు ఇతర (05) మంది కమిషన్ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లాను సందర్శించుచున్నారు. సందర్శనలో భాగంగా 11 తేదీ బుధవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయము లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో రివ్యూ మీటింగ్ తీసుకొనబడును. అట్టి మీటింగ్ నందు ఎస్సీ/ ఎస్టీ లపై అట్రాసిటీలు, భూములు, స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మొదలగు అంశముల పై రివ్యూ నిర్వహించబడను అని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివిధ సంక్షేమ హాస్టల్స్ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత మెరుగ్గా సమర్ధవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.





మెదక్ బ్యూరో: నగర నిజం, 10 జూన్ -2025మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు వివిధ సంక్షేమ హాస్టల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తో 2025-26 సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సమర్థ నిర్వహణకు కలెక్టర్ తగు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరింత మెరుగ్గా నిర్వహణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.క్షేత్రస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్ స్థాయిలో ఆకస్మిక సందర్శించినప్పుడు సంక్షేమ హాస్టల్ నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందిస్తూ పరిశుభ్రమైన ఆహారం అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణ పటిష్ట కార్యాచరణ ద్వారా అవగాహన సదస్సులో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి విద్యాసంస్థల్లో టీచింగ్ నాన్ టీచింగ్, ఉపాధ్యాయులు, కుక్, కమాటీలతో సమావేశాలు నిర్వహించుకుని చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో బుష్ క్లియరెన్స్ చేపట్టాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా లైట్స్ ఉండాలని, విద్యార్థులతో ఎవరు కూడా ఇతర పనులు చేయించవద్దని, నాణ్యమైన గుణాత్మక విద్య, అందించడంతో పాటు మానసిక శారీరక, దృఢత్వానికి ఆసక్తికరమైన క్రీడలు మీద విద్యార్థినీ విద్యార్థులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సురక్షితమైన ఆహారాన్ని సిద్ధం చేయడానికి, కుక్, కమాటీలు, వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా మాస్కు ధరించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడంతోపాటు వంటగది పరిశుభ్రత అనేది వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి చాలా ముఖ్యం. అని తెలిపారు. వంటగది ఉపరితలాలు మరియు పనిముట్లను శుభ్రపరచడం, ఆహారాన్ని సరిగ్గా నిల్వ చేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. వంట చేసే సిబ్బందికి తప్పనిసరిగా టీ హబ్ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తద్వారా వారి హెల్త్ ప్రాబ్లమ్స్ ముందే గుర్తించవచ్చు అన్నారు. కూరగాయ నిల్వలు వంట ఉండే సామాగ్రి భద్రపరిచి విధానం, స్టోర్ రూమ్ పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు.కాలం చెల్లిన వంట వండే నిత్యవసర వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని తెలిపారు. స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులు ఒక్కసారి ఓపెన్ చేసి వాడి భద్రపరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వంట వండటం వండిన తదుపరి ఆహార నాణ్యతలను టేస్ట్ చేయడం అనేది ఫుడ్ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార నాణ్యతల కు సంబంధించి రిజిస్టర్ పెట్టుకుని రిజిస్టర్లో ఏ రోజుకు ఆరోజు ఫుడ్ టెస్టింగ్ చేసిన వారి పేర్లు సంతకాలతో పాటు నమోదు చేయాలన్నారు. రుచి శుచికరమైన ఆహారం మాత్రమే విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండడంతోపాటు చదువులతో ఆసక్తి కనబరుస్తారని తెలిపారు పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించినప్పుడు వారితో సమన్వయంగా మెలగాలని ప్రభుత్వ విద్యా బోధనపై పిల్లల సత్ప్రవర్తన పై ప్రభుత్వ విద్యాసంస్థల వసతులుచర్చించుకొని, తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ కేజీబీవీలు, లలో సీసీటీవీల కెమెరాల అమరిక పూర్తయిందని పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయం ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం మెరుగుపరచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించి ఏ ఒక్క సంఘటన జరగటానికి వీలులేదని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇటువంటి సంఘటనలు జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా అనుకోని సంఘటన సంభవించినప్పుడు వెంటనే డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి కి తెలియపరచి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమయం ఇప్పుడే ప్రారంభమైందని 2025 -26 సంవత్సరంలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ పాస్ పర్సంటేజీలో గతంలో కంటే భిన్నంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ఈసారి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా విద్యార్థినీ విద్యార్థులను కేటగిరి వారీలుగా విభజించి సబ్జెక్టులలో వెనుకబడిన వారిని నైపుణ్యత గల అభ్యసన ద్వారా ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆర్ బి ఎస్ కే క్లీనింగ్ వైద్య పరీక్షలు పిల్లలందరికీ చేయించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు పటిష్ట ప్రణాళికతో నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి.ఇ.ఓ రాధా కిషన్ ,గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ప్రభుత్వ సంస్థల ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎమ్మార్వో బాధ్యతలు స్వీకరిస్తున్న రాయికోడ్ మండలం ఆశాజ్యోతి



( నగర నిజం ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో నూతనంగా ఎమ్మార్వో మేడం ఆశ జ్యోతి గారికి కలిసి శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిఆర్ యువసేన రైకోడ్ మండలం అధ్యక్షుడు దుర్గేష్. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సునీల్. లక్ష్మణ్ తదితరులు శాలువాతో సన్మానించడం జరిగింది.

## తూప్రాన్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, జూన్, 10.తూప్రాన్ పోలీస్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ను మంగళవారం ఉదయం ప్రముఖ నాయకులు ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ కుమ్మరి రమేష్, లయన్ బలరాం రెడ్డి,లయన్ గరీగే నర్సింగ్ రావు,లయన్ డాక్టర్ అప్సర్ భాయ్,ఆచారి లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించి సత్కరించారు. తూప్రాన్ కు నూతనంగా బదిలీపై వచ్చిన డీఎస్పీ నరేందర్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మంగళవారం నాడు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. తూప్రాన్ డీఎస్పీ గా మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్‌బ్యూరో : నగర నిజం, 10 జూన్ -2025మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ పంచాయతీరాజ్ డిఇ పాండురంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావును పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు,నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా..శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు

- మంగళవారం రోజున అధికంగా తరలివచ్చిన భక్తులు
- అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 10:::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ..భక్తులు అధికంగా తరలివచ్చి.. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణతో పాటుమహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి..వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయినది. భక్తులకు అన్ని ఏర్పాట్లు దేవాలయ పాలకవర్గం, ఆలయ ఇఒ శేఖర్ గౌడ్ , మాజీ సర్పంచ్ సాయిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కల్పించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహా ఊరేగింపు

- స్వామివారి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు, ఎల్ ఏన్ ఆర్ యువసేన వ్యవస్థాపకులు లొంక నర్సిములు





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 10::వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామ అనుబంధ గ్రామమైన ఉష్యానాయక్ తండాకు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గిర్మాపూర్ గేట్ , జై రాం తండా మీదుగా.. ఉష్యానాయక్ తాండ వరకు శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహాన్ని ఊరిగింపుగా , యువకుల నృత్యాలు ఆనందోత్సవాల మధ్యన తీసుకువచ్చారు. తండాలో ప్రజలు స్వామి వారికి పూజలు జరిపారు. ఉష్యానాయక్ తండాలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు, ఎల్ ఏన్ ఆర్ యువసేన వ్యవస్థాపకులు లొంక నర్సిములు, గీర్మాపూర్ రాంరెడ్డి, రాములు,పెద్దేముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ , తండా వాసులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఏన్ ఆర్ యువసేన సభ్యులు, గిర్మాపూర్ గ్రామ పెద్దలు , గ్రామస్తులు, ఉష్యానాయక్ తండా వాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ప్రేమ పేరుతో మైనర్‌పై యువకుడి అఘాయిత్యం

- గర్భం దాల్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనర్ బాలిక
- అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు!
- నిందితుడు కొత్వాల్ గూడ వాసిగా అనుమానం...?
- బాలిక నోరు విప్పితే నిందితుడు ఎవరో తేలే అవకాశం



రాజేంద్రనగర్, జూన్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ పేరుతో ఓ యువకుడు మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గర్భం దాల్చిన బాలిక... పెళ్లి కోసం ఒత్తిడి చేయడంతో యువకుడు నిరాకరించాడు. దీంతో బాధితురాలు శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన ఓ యువకుడు శంషాబాద్ కు చెందిన ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపాడు.శారీరకంగా బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఫలితం.... బాలిక గర్భం దాల్చింది. దీంతో తనను పెళ్లి చేసుకోవాలంటూ బాధితురాలు యువకుడిని నిలదీసింది. ఇందుకు అతను నిరాకరించడంతో తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన బాలిక శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. దీంతో బాధితురాలు తో పాటు బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానిత నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక..?



యువకుడి చేతిలో మోసపోయి గర్భం దాల్చిన బాధితురాలు ప్రస్తుతం హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. బాలిక కోలుకున్నాక నిందితుడిని గుర్తించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు నిందితుడిని కాపాడడానికి కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన రాజకీయ నేతలు, పలుకుబడి గల నాయకులు రంగంలోకి దిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. బాలిక కుటుంబానికి నయానో భయానో ముట్టజెప్పి రాజీ కుదిరించే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన శంషాబాద్ లో కలకలం రేపింది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మేడిపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయండి

- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి
- గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్ రెడ్డికి వినతి



ఇబ్రహీంపట్నం, జూన్ 10 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి మంగళవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో ఎంతో మంది ఉన్నతంగా చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. పోటీ పరీక్షల నిమిత్తం కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసి, పుస్తకాలు నిల్వ ఉంచితే ఎంతో మందికి మేలు చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలకు సమాయత్తం కావాల్సిన నిరుద్యోగులు గ్రంథాలయం లేక, పుస్తకాలు అందుబాటులో లేక వివిధ ఉద్యోగాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎంతోమంది చదువుకున్న వారు ఉన్నారని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి, పుస్తకాలను నిల్వ ఉంచితే ఎంతో మందికి ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. యువకులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగస్థులకు కూడా గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున తక్షణమే గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్ రెడ్డి త్వరలో గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నూతన భవనాన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

# జూన్ 30 వరకు రేషన్ గడువు పొడిగింపు



**ఇబ్రహీంపట్నం, జూన్ 10 ( నగరనిజం ) : రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించినట్లు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ బియ్యం జూన్ నెలలో 3 నెలలకు సరిపడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గడువు జూన్ 30 వరకు పొడిగించామని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.**

# భూ సమస్యలను పరిష్కరించండి : సీపీఐ(ఎం)




ఇబ్రహీంపట్నం, జూన్ 10 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కొత్తపల్లిలో నిర్వహించిన భూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కు సీపీఐ(ఎం) నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ప్రధానంగా ఎన్నో సంవత్సరాల నుండి నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 32, 178, 182, 222 లలో రైతులకు రైతు భరోసా కల్పించాలన్నారు. ప్రతి రైతు భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. భూ సమస్యలను పరిష్కరించి, ప్రతి రైతుకూ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కావాలి జగన్, విప్లవ్ కుమార్, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి పోలే శివ, సభ్యులు వెంకటేష్%ా

# పీసీసీ ప్రధాన కార్యదర్శిగా అంగోత్ వెంకటేష్ పవార్



ఇబ్రహీంపట్నం, జూన్ 10 ( నగరనిజం ) : పీసీసీ ప్రధాన కార్యదర్శిగా యాచారం మండల పరిధిలోని తక్కల్లపల్లితండాకు చెందిన అంగోత్ వెంకటేష్ పవార్ ను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... నాటి వైఎస్ఆర్ పాదయాత్రలో ఆయనతో కలిసి నడిచానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు, తమపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టిన దానికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ పెద్దలకు, కాంగ్రెస్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పేరూరి ప్రసన్న కుమార్ శర్మ



ఇబ్రహీంపట్నం, జూన్ 10 ( నగరనిజం ) : పీసీసీ ప్రధాన కార్యదర్శిగా మంచాల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరూరి ప్రసన్న కుమార్ శర్మను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నట్లు తెలిపారు. నాటి వైఎస్సార్ పాదయాత్రలో ఆయనతో కలిసి నడిచానని తెలిపారు. తన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్ఠానం పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు, తమపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టిన దానికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా జోర్క దయానంద్ ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలు



కుంట్లూర్, జూన్ 10 (నగర నిజం): పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ ఈదమ్మ గుడి దేవాలయం వద్ద జోర్క దయానంద్ ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవా యూత్ సభ్యులు సమిష్టిగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జింక నరేష్ ముదిరాజ్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక యువత, ముదిరాజ్ సంఘ సభ్యులు, దేవా యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. అనంతరం పాల్గొన్న అతిథులకు మిఠాయిలు, ప్రసాదం పంపిణీ చేశారు.

# "వికసిత కృషి సంకల్ప అభియాన్ 12వ రోజు కార్యక్రమం



బండ్లమూరు, జూన్ 10 (నగర నిజం): రంగారెడ్డి జిల్లాలో "వికసిత కృషి సంకల్ప అభియాన్ 12వ రోజు కార్యక్రమం జూన్ 10న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రైతులకు అధిక దిగుబడి ఇచ్చే విత్తన రకాల ప్రాముఖ్యత, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిఏఆర్–సిఆర్ఐడీఏ , కృషి విజ్ఞాన కేంద్రం , రంగారెడ్డి శాస్త్రవేత్తలు చురుకుగా పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు డా. అరుణ్ శంకర్, డా. కె. శ్రీనివాస్ రెడ్డి, డా. చంద్రకాంత్, డా. బి. ప్రియ, డా. సుధీర్, డా. ఎస్. దిలీప్, డా. వీర్ గౌతం చౌహాన్ తదితరులు రైతులతో మంతనలు జరిపారు. ఈ సందర్భంగా పంట దిగుబడిని మెరుగుపరచడంలో నాణ్యమైన విత్తనాల పాత్రను వివరిస్తూ, రెడ్‌గ్రామ్ విత్తనాలను పంపిణీ చేశారు. వాతావరణ అనుకూలత, కీటక నియంత్రణ, విత్తన శుద్ధి పద్ధతులు, ప్రాదేశిక అనుకూలతకు అనుగుణంగా విత్తనాల ఎంపికపై వివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై ప్రదర్శనలు, చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్లు, ఫీల్డ్ విజిట్లు నిర్వహించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి మన్నికైన సాగుదారులు అవ్వాలని శాస్త్రవేత్తలు ప్రోత్సహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా రైతుల జీవన ప్రమాణాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. బండ్లమూరు, చీడేడ్, దాద్పల్లి, నక్రేపల్లి, తూలెకలేం, తుర్కగూడ, నల్లవెల్లి, చింతపట్ల, కుర్మిద్దావితి గ్రామాల్లో 1359 మంది రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధనను గ్రామీణ స్థాయిలో అమలు చేయడం ద్వారా ఉన్నత దిగుబడులవైపు రైతులను తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమం నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ఈనెల 13న బోడుప్పల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్



నల్లమాస మధుసూదన్ గౌడ్

**బోడుప్పల్, 10, జూన్, నగర నిజం) : నల్లమాస మధుసూదన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మధు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 13న బోడుప్పల్ భీమిరెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ క్యాంపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుంది. ఈ హెల్త్ క్యాంపులో విన్ విజన్ నేతృత్వంలో కంటి వైద్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనుండగా, కామినేని హాస్పిటల్ నుండి వచ్చిన వైద్యులు చర్మ సంబంధిత సమస్యలపై వైద్య సేవలు , జనరల్ వైద్య సేవలు అందించనున్నారు. సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మధుసూదన్ గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది ఇదే తరహాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కూడా వెల్లడించారు.**

# నేడు తారామతిపేట్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

తారామతిపేట్, జూన్,10, అబ్దుల్లాపూర్మెట్ మండలం నగరనిజం :తారామతిపేట్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా ఈ గ్రామానికి విచ్చేస్తున్నారు.వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలపై సాంకేతిక పరిష్కారాలు, లాభసాటిగా వ్యవసాయాన్ని మార్చుకునే మార్గాలు, మరియు ఇతర వ్యవసాయ సంబంధిత అంశాలపై ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేస్తూ, తారామతిపేట్ గ్రామానికి చెందిన అన్ని రైతులు ఉదయం 8 గంటలకు మునిసిపల్ వార్డు కార్యాలయం వద్దకు హాజరై, సభను విజయవంతం చేయాలని కోరారు.

# నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా "నిశ్శబ్ద" సినిమా టీజర్ లాంఛ్



హైదరాబాద్ / నగరనిజం : మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "నిశ్శబ్ద". ఈ చిత్రాన్ని శ్రీ రిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న "నిశ్శబ్ద" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్ లో ఘనంగా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగానటుడు సూర్య మాట్లాడుతూ – "నిశ్శబ్ద" చిత్రంలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ పాత్ర నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను. మా ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారికి బర్త్ డే విశెస్ చెబుతున్నా. ఆయన ఈ చిత్రంతో ఎంతోమంది కొత్తవాళ్లకు అవకాశం కల్పించారు. అన్నారు.యువ హీరో కృష్ణ మాట్లాడుతూ – "నిశ్శబ్ద" సినిమా టీజర్ చాలా బాగుంది. మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. డైరెక్టర్ రమణమూర్తి మంచి హారర్ థ్రిల్లర్ మూవీని చూపించబోతున్నాడు. ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారు ఇలాగే చాలామంది యంగ్ టాలెంట్ కు అవకాశాలు ఇవ్వాలి. అన్నారు.యువ హీరో సంజయ్ మాట్లాడుతూ – టీజర్ లాంఛ్ సందర్భంగా "నిశ్శబ్ద" టీమ్ అందిరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. సినిమాల్లో చిన్నవి, పెద్దవి అనేది ఉండదు కంటెంట్ బాగున్న చిత్రాలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. "నిశ్శబ్ద" సినిమాలో కూడా మంచి కంటెంట్ ఉన్నట్లు టీజర్ తో తెలుస్తోంది. ఈ సినిమాను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరో మనోజ్ కుమార్ మాట్లాడుతూ – "నిశ్శబ్ద" మూవీలో హీరోగా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి ఆడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయ్యాను. మా డైరెక్టర్ రమణమూర్తి గారు ఇచ్చిన సజెషన్స్ వల్లే ఈ మూవీలో బాగా నటించగలిగాను. షూటింగ్ టైమ్ లో ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. మాది చిన్న సినిమా కాదు. మంచి స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న సినిమా. హారర్ ఎలిమెంట్స్ ఆకట్టుకుంటాయి. ఎక్కడా అసభ్యత ఉండదు. క్లీన్ హారర్ మూవీగా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.హీరోయిన్ ఆశిత రెడ్డి మాట్లాడుతూ – "నిశ్శబ్ద" చిత్రంతో నేను హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నాను. ఈ సినిమాలో నాకు ఎక్కువగా డైలాగ్స్ ఉండవు. పర్ ఫార్మెన్స్ తోనే ఆకట్టుకునే ప్రయత్నం చేశా. నాతో పాటు నటించిన ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ చాలా సపోర్ట్ చేశారు. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రమణమూర్తి గారికి, ప్రొడ్యూసర్స్ శ్రీనివాస్, సంధ్యారాణి గారికి థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ – ఈ రోజు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా. "నిశ్శబ్ద" టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. సినిమా కూడా అంతే బాగుంటుంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఇంట్రెస్టింగ్ మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వీలైనంతమంది కొత్త వాళ్లకు అవకాశాలు ఇచ్చి కంటెంట్ ఉన్న మంచి చిత్రాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.నిర్మాత ఎం. సంధ్యారాణి మాట్లాడుతూ – మా "నిశ్శబ్ద" సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఒక డిఫరెంట్ హారర్ థ్రిల్లర్ మూవీగా మా సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. మా సంస్థ నుంచి మరిన్ని మంచి చిత్రాలు రాబోతున్నాయి. అన్నారు.డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి మాట్లాడుతూ – నేను గతంలో ప్రేమ తరంగాలు అనే ఓ లవ్ స్టోరీ మూవీ రూపొందించాను. ఇప్పుడు "నిశ్శబ్ద" అనే హారర్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారు ఎంతో సపోర్ట్ అందించారు. మొత్తం రాత్రుళ్లు షూటింగ్ చేశాం. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 5 వరకు షూటింగ్ చేసేవాళ్లం. మా కాస్ట్ అండ్ క్రూ షూటింగ్ కు ఎంతో సపోర్ట్ చేశారు. మీ అందరి ఆదరణతో "నిశ్శబ్ద" సినిమా త్వరలోనే థియేటర్స్ లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.నటి నాగలక్ష్మి మాట్లాడుతూ – నేను "నిశ్శబ్ద" చిత్రంలో దెయ్యం పాత్రలో కనిపిస్తాను. నాకు నలుగురు సిస్టర్స్, వాళ్లు కూడా దెయ్యం క్యారెక్టర్స్ చేశారు. మాలాంటి యంగ్ టాలెంట్ కు అవకాశం ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ గారికి థ్యాంక్స్. అన్నారు.నటీనటులు: మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి, భాగ్య, హరిత, నాగ లక్ష్మి, టబు, షైని మహేశ్వరీ, తమన్నా, హనుమాన్ గారు, ఫాతిమా, రామ్ రెడ్డి, రాజు, మహేందర్ రెడ్డి, విజయ్ వరంగల్, చంటి, చిత్ర, షన్ను, చిత్ర, సై సూర్య, నయనిక, నితిన్, రమీజ షేక్, తదితరులు...టెక్నీషియన్స్నిర్మాత: ఎం. సంధ్యా రాణి, ఎం. శ్రీనివాస్కథ కథనం దర్శకత్వం : రమణ మూర్తి తంగెళ్లపల్లి డీవోపీ: నందన్ కృష్ణసంగీతం : అభిషేక్ రూఫుస్ఆర్ట్ డైరెక్టర్: సురేష్ ( చంటి )దర్శకత్వం విభాగం: కిరణ్ కుమార్, ప్రతాప్, సుమలత, సింహామేనేజర్: వెంకటేశ్వర్లుమెకప్: రమేష్స్టిల్ ఫోటోగ్రాఫర్: చందుఆన్‌లైన్ ఎడిటర్: త్రివిక్రమ్పీఆర్ఓ – ఆర్ కే చౌదరిప్రత్యేక కృతజ్ఞతలు : శ్రీనివాస్ .యమ్, నరేంద్ర, దశరథ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# "ఇండియన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ - 2025" పి. వెంకట్ రెడ్డికి అవార్డుకు ఎంపిక



హైదరాబాద్, జూన్ 10, (నగర నిజం):హైదరాబాద్‌లోని ది పార్క్ హెూటల్‌లో ఈనెల 14న నిర్వహించనున్న "ఇండియన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ - 2025" కార్యక్రమంలో పునరుత్పాదక శక్తి రంగంలో విశేష కృషి చేసిన పి. వెంకట్ రెడ్డి అవార్డు అందుకోబోతున్నారని నిర్వాహకులు తెలిపారు."ఇండియన్ ఐకానిక్ రిన్యూవబుల్ ఎనర్జీ పైనీరు - 2025" కేటగిరీలో ఆయనను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని విస్తరించేందుకు వెంకట్ రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందిస్తున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు.ఈ సందర్భంగా స్పందించిన వెంకట్ రెడ్డి, "ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది నా పరిశ్రమలో సాగిన ప్రయాణానికి గౌరవ సూచకంగా భావిస్తున్నాను. ఇది మరింత బాధ్యతతో ముందుకెళ్లేందుకు ప్రోత్సాహమిస్తుంది" అని అన్నారు.పలు విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ఇండియన్ ఐకాన్ అవార్డులు ప్రతి ఏడాది ప్రదానం చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE